విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ప్రాధాన్యత భవనాల పనులు వెంటనే పూర్తి చెయ్యాలి

'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా సంబరాలు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి

విశాలాంధ్ర - విశాఖపట్నం : ఆడుదాం ఆంధ్రా కింద గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి లో పోటీలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక ను సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యస్ జవహర్ రెడ్డి విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో హౌసింగ్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, హ్యాండ్లూమ్ డే, వ్యవసాయ అనుబంధ, జగనన్న సురక్ష, జేకేసి, ఆడుదాం ఆంధ్రా లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాధాన్యత భవ నాలు పెండింగ్ పనులను వెంటనే పూర్తి చెయ్యాలన్నారు. హౌసింగ్ కార్య క్రమం కింద స్టేజ్ కన్వర్షన్ పై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. నా నెల - నా దేశం ("మేరి మిట్టి, మేరా దేశ్") ప్రచారం మన సాంస్కృతిక మూలాలను మరియు జాతీయ గుర్తింపును కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పే విధంగా జిల్లా స్థాయి లో ప్రజా ప్రతినిధులతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. హౌసింగ్ లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసిన చోట సోప్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వేకు సంబంధించి ఫైనల్ ఆర్ వోఆర్ కింద తహాశీల్దార్, జేసీ లాగిన్ లో పెండింగ్ ఉన్న వాటిని సత్వర పరిష్క రించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు దిశా నిర్దేశం చేసి ప్రాధాన్యత భవనాలు నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలన్నారు. జగనన్న పాల వెల్లువ కింద యూనిట్స్ గ్రౌండ్ చేసిన వివరాలు ఆన్లైన్ వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యడం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా నుండి కలెక్టర్ డా ఏ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి కలిసిన అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ

విశాలాంధ్ర - అరకులోయ : ఇటీవల నూతనముగా వైసిపి పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ గా నియమితులైన టీటీడీ చైర్మన్ వైసిపి పార్టీ అరకు, పాడేరు, నియోజకవర్గాల ప్రాంతీయ సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డిను అరకు ఎమ్మెల్యే తో పాటు వైసిపి శ్రేణులు ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలిపారు. అరుకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డిను అరకు ప్రాంతానికి పర్యటించ వలసినదిగా కోరారు.అందుకు ఆయన తప్పకుండా పర్యటిస్తానని హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ టిటిడి చైర్మన్, వైసీపీ పార్టీ అరకు, పాడేరు, నియోజక వర్గాల ప్రాంతీ సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అరకు నియోజక వర్గ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ నాయకత్వంలో అరకు నియోజకవర్గం పరిధిలో అత్యద్భుతంగా అడుగులు వేయడం సంతోషకరమని గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 200 రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకుని ఆదివాసి గిరిజన ప్రాంత ప్రజా మద్దతు కూడ గట్టుకుంటు నిరంతరం ప్రజలలో ఉంటూ పార్టీ విధి విధానాలకు ఆదేశాలకు కట్టుబడి నిర్వహి స్తున్నటువంటి పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమములను విజయ వంత ముగా ముగిస్తూ రాష్ట్ర స్థాయిలో అనేక శాసనసభ్యులకు ప్రేరణగా నిలు స్తున్న అరుకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ లాగా ప్రతి ఒక్కరూ ఆదర్శంగా నిలు వాలన్నారు. ఈ యొక్క భేటీలో మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ గవర్నర్ కోట ఎమ్మెల్సీ అభ్యర్థి కుంభ రవిబాబు అరకు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పలుశాఖల చైర్మన్‌లు మరియు డైరెక్టర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

హిందుస్థాన్ షిప్ యార్డు కంపెనీని సందర్శించిన ఆదర్శ్ విద్యార్థులు

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు హిందూస్తాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ కంపెనీని శనివారం సందర్శించారు. నూతన విద్యా విధానం 2020 గైడ్ లైన్స్ ప్రకారం కోకర్యులర్ యాక్టివిటీలో బాగంగా విద్యార్థులు హిందూస్తాన్ షిప్యార్డ్ లిమిటెడ్ పారిశ్రామిక సందర్శన జరిగిందని ప్రిన్సిపల్ ఎన్ ఇ ఫ్లోరా తెలియచేసారు. ఆదర్శ్ డిగ్రీ కళాశాల బి కామ్, బిబిఏ, బిఎ విద్యార్థుల మేనేజ్మెంట్ లెక్చరర్ ఫాథి మున్నిసా బేగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు షిప్ బిల్డింగ్ గురించి వివరించారు. విద్యార్థులకు లెక్చరర్ డి.సింహాచలం, వి.జీ.పద్మ బాధ్యత వహించగా విద్యార్థులు వారి ప్రాజెక్ట్ వర్క్ లో బాగంగా క్షేత్ర పరిశీలనా చేయడం వలన చక్కగా విజ్ఞానానికి సంబందించిన విషయాలు నేర్చు కున్నారని ప్రిన్సిపల్ తెలియచేసారు. విద్యార్థులకు నేరుగా బోధించడం వలన పరిశీలనా జ్ఞానం వస్తుంది అని వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, బల్సాన్ ఏ.ట.రవిబాబు తెలిపారు, ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్న విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల సెక్రటరీ మరియు కర్స్పాండెంట్ టి. థియోఫిలస్ అభినందిస్తూ, మిగిలిన సబ్జెక్టులు చదువుతున్న విద్యా ర్థులకు కూడా ఈ విధంగా వివిధ ప్రాం తాలకు పర్యటనలు నిర్వహిస్తామని తెలిపారు.

కొండపై ఎంపీ విజయసాయిరెడ్డి ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - ఆనందపురం : అనందపురం మండలం తర్లువాడ పంచాయతీ పరిధిలో ఉన్న కొండను వైకాపా సీనియర్ నాయకులు ఎంపీ విజయ సాయిరెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కనీసం స్థానిక నాయకులు కూడా సమాచారం ఇవ్వకుండా వచ్చి ఉదయం 8 గంటల సమయం నుంచి 10 గంటల వరకు సుమారు రెండు గంటల సమయం కొండపైన విలేజ్ సర్వేలతో సర్వే చేపించి పర్యవేక్షణ చేశారు. అయితే ఇక్కడ స్థానిక నాయకులైన ఎంపీపీ స్థానిక సర్పంచ్‌ని కూడా కొండపైకి రాకుండా వస్తే బాగుండదని హుకుం జారీ చేశారు. ఎంపీ రావడం విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు కొండ ప్రాంతానికి చేరుకున్నారు. అయితే ఇక్కడ తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే కొండపైన సుమారు ఒక 5 ఎకరాల ప్రాంతంలో చెర్చ్ నిర్మిస్తారని సమాచారం ఉందని స్థానికులు అనుకుంటున్నారు.

పుంగనూరు ఘటనపై మండిపడ్డ టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : చిత్తూరు జిల్లా పుంగనూరులో పోలీసు అండదండలతో వైసీపీ కార్యకర్తలు టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రిని అడ్డగించడాన్ని స్థానిక టిడిపి శ్రేణులు తీవ్రంగా ఖండించారు. రోడ్డుపై ఆందోళన చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డు చెప్పారు. దీంతో పార్టీ కార్యాలయంలో ఆందోళన వ్యక్తం చేశారు. జగన్‌కు, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేదా అని ప్రశ్నించారు. తాగునీటి ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాన్ని అడ్డుకున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు ఆదరణ పెరుగుతుందని అక్కసుతో పోలీసుల అండదండలతో దాడులకు వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిం చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, మల్లపురెడ్డి రమాకుమారి, బొంది కాశీ విశ్వనాద్, పల్లా విలియంకేరి, చిక్కాల శ్రీను, చింతలపు ప్రదీప్, పెదిరెడ్డి నాగ వెంకటరమణ, విర్ల కళ్యాణి, కురందాసు శివ, లక్ష్మీనారాయణ, లెక్కల గోవిందునాయుడు, జూరెడ్డి ప్రసాద్, గుల్లా నాగరాజు, వేములపూడి అప్పారావు, కశింకోట సత్తిబాబు, చిరుకూరి పేర్రాజు, రాజాన ఆది, కట్టా శ్రీను, వంకా శివ, దువ్వి శ్రీనివాస్, ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల అభివృద్ధికి సహకరించండి : జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : పార్కుల అభివృద్ధికి సహకరించాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ నగరంలోని పార్కుల అసోసియేషన్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నగరంలో పార్కుల అసోసియేషన్ సభ్యులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కుల అభివృద్ధికి సహకరించాలని రెసిడేన్షియల్ అసోసియేషన్ సభ్యులను కోరారు. జివిఎంసి పరిధిలో సుమారు 143 పార్కులు ఉన్నాయని, వాటిలో దాదాపు 80 పార్కులు అసోసియేషన్ సభ్యులు నిర్వహి స్తున్నారని తెలిపారు. మిగిలిన పార్కులను ఆయా ప్రాంత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు దత్తత తీసుకొని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. పార్కుల అభివృద్ధికి జివిఎంసి సహకరిస్తుందని వాటి నిర్వహణ ఆయా ప్రాంత రెసిడేన్షి యల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులే చూడాలని కోరారు. వాటి నిర్వహణ కొరకు నామమాత్రపు ఎంట్రీ ఫీజు వసూలు చేస్తే ఏ విధంగా ఉంటుందని సభ్యులు సూచించాలన్నారు. పలు పార్కుల అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పార్కుల అభివృద్ధికి కమిషనర్ ప్రత్యేక దృష్టి చారిస్తున్నారని అందుకు కమిషనర్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఆహ్లాదం కొరకు పార్కులో ఎంతో ఉపయోగపడతాయని వాటి నిర్వహణ కొంత ఇబ్బంది అయినప్పటికీ అసోసి యేషన్ సభ్యుల సహకారంతో వాటిని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పార్కులో మౌలిక వసతులు కల్పిస్తే ఎంట్రీ ఫీజు వసూలు చేయవచ్చని చిన్న చిన్న పార్కుల్లో అది సాధ్యం కాకపోవచ్చు అన్నారు. అనంతరం పార్కుల అసోసియేషన్ సభ్యులు పార్కులోని సమస్యలపై కమిషనర్ కు వినతి పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిడి(హార్టికల్చర్) దామోదర రావు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులపై ఐక్యంగా ఉద్యమించాలి : ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య

విశాలాంధ్ర - గాజువాక సిటీ : మహిళల పై జరుగుతున్న దాడులపై పోరా టానికి మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ) రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య గాజువాక నియోజక వర్గ సమావేశం గాజువాక లో శనివారం జరిగింది. సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తిలి విమల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో నేడు మహిళల పై దాడులు, హత్యలు , అత్యాచారాలు పెరిగాయని , మహిళల పై జరుగుతున్న దాడులను అరికట్టడం లో పాలక పక్షాలు పూర్తిగా విఫల మయ్యాయని విమర్శించారు. మైనర్ బాలికలపై అత్యాచారాలు ఎక్కు వయ్యా యని అన్నారు. నేటి సమాజం లో మహిళలకు రక్షణ కరువైందని , ప్రతి మహిళ ఈ దాడులపై పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. తక్షణమే పాలక పక్షాలు మహిళల రక్షణకు మెరుగైన చట్టాలు రూపొందించాలని అన్నారు. మహి ళలంతా తమ హక్కుల సాధనకు పోరు సాగించాలని పిలుపునిచ్చారు. కె.వనజాక్షి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళా నేతలు దేముడమ్మా, జయ, శ్రీలక్ష్మి, పిల్లా సూర్య పద్మ, పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మహిళా సమాఖ్య నియోజక వర్గ కమిటీ అధ్యక్షురాలు గా పిల్లా సూర్య పద్మ, ప్రధాన కార్యదర్శి గా కె. వన జాక్షీ, ఉపాధ్యక్షురాలు గాయత్రీ , దానమ్మ , సహాయ కార్యదర్శులుగా ఏ. శ్రీలక్ష్మి , పెంటమ్మ తో పాటు 15 మంది కార్య వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) సదస్సులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం, రాజమండ్రి, ఏలూరు సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరి ష్కారం కోసం సదస్సులు నిర్వహిస్తు న్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి బి.సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం సర్కిల్ (శ్రీకాకుళం రూరల్ సబ్ డివిజన్, తేది 09.08.2023), విశాఖపట్నం సర్కిల్ (అనకాపల్లి డివిజన్ యలమంచిలి సబ్ డివిజన్, తేది 11.08.2023), విజయనగరం సర్కిల్ (పార్వతీపురం సబ్ డివిజన్ తేది 18.08.2023), రాజమండ్రి సర్కిల్ (జగ్గంపేట డివిజన్ ప్రత్తిపాడు సబ్ డివిజన్, తేది 22.08.2023), ఏలూరు సర్కిల్ (జంగారెడ్డిగూడెం డివిజన్ లోని కామవరపుకోట సబ్ డివిజన్, తేది 23.08.2023) కార్యాలయాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే సదస్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను చైర్ పర్సన్, సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చన్నారు. అంతేకాకుండా విశాఖపట్నం సీతమ్మధారలోని ఏపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈసదస్సుల్లో చైర్ పర్సన్ బి.సత్యనారాయణతో పాటు సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.హరిబాబు, డా. రాయసం సురేంద్రకుమార్ పాల్గొంటారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని శాంతి ర్యాలీ

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని అడ్డు రోడ్డు లోని న్యూ విశాఖ మండల పాస్టర్స్ సహవాస ఉత్తరాంధ్ర పాస్టర్స్ ఎల్డర్స్ ఎస్ రాయవరం మండలం వారి ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ... తక్షణము మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని అలాగే చెరువులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మణిపూర్ బాధితులకు నష్టపరిహారం ఇచ్చి బాధ్యులపై తగు చర్యలు చూసుకోవాలని నినాదాలు చేశారు. ఈ ర్యాలీకి పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

విశాలాంధ్ర - పరవాడ : పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి ఆల్బెండ జోల్ మాత్రలు తప్పనిసరిగా వేయిం చాలని ఎంపీడీవో వి. హేమ సుందరరావు అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని పాటశా లలు, అంగన్వాడీ కేంద్రాలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వాడచీపురుపల్లి, పరవాడ పీహెచ్ సీల ఆధ్వర్యంలో నిర్వహించిన పంపిణీ కార్యక్రమంలో హేమ సుందరరావు మాట్లాడారు. నులి పురుగుల వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక, మానసిక సమస్యలు వస్తాయన్నారు. వాటిని అరికట్టేందుకు సిబ్బంది ద్వారా ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. తహసిల్దార్ పి.కనాకారావు మాట్లాడుతూ పరవాడ పీహెచ్ సి పరిధిలో 6100, వాడ చీపురుపల్లి పీహెచ్ సీ పరిధిలో 3420 మంది పిల్లలు లక్ష్యంగా మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరవాడ,వాడ చీపురుపల్లి వైద్యాధికారులు రంజిత్, అప్పారావు, సి. హెచ్.ఓ ఎం.ఎస్.ఎస్. సాయిరాం, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన కుమారుడి భూమికి రహదారి నిర్మాణం ఆపాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ : జీవీఎంసీ 5 వ వార్డు పరిధిలో విశాఖపట్నం రూరల్ మండలం పరదేశిపాలెం సర్వే నెంబరు 187/1 లో రాష్ట్ర రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు కుమారుడు ధర్మాన రాంమనోహర్ నాయుడు పేరుతో ఉన్న 'వర్జిన్ డాక్ ప్రైవేట్ లిమిటెడ్' కి చెందిన 4.39 ఎకరాల భూమికి జీవీఎంసీ నిధులతో వేస్తున్న రహదారిని వెంటనే అపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు జీవీఎంసీ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వాసుపల్లి సత్తయ్య అనే మాజీ సైనికుడి పేరుతో నకిలీ పట్టా సృష్టించి, కలెక్టర్ ద్వారా ఎన్ఓసి ఇప్పించుకొని ఈ భూమిని ధర్మాన అక్రమంగా కబ్జా చేసారని విమర్శించారు. దీనిపై అన్ని వివరాలతో 2017 అప్పటి ప్రభుత్వం నియమించిన సిట్‌కి ఫిర్యాదు (నెంబరు 2287/7-20-2017) ఇచ్చామని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నియమించిన సిట్ కి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇది సిట్ దర్యాప్తులో ఉందని, ఇంకా నివేదిక బయట పెట్టక ముందే ఆ భూమికి జీవీఎంసీ నిధులతో రహదారి నిర్మించడం సరైనది కాదని అన్నారు. వెంటనే ఆ రహదారి నిర్మాణం అపాలని డిమాండ్ చేశారు. ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బుతో రహదారి నిర్మాణం చేపట్టడం అక్రమమని అన్నారు. ప్రభుత్వ పక్షాన ఉండి ప్రజల ఆస్తులను సంరక్షించాల్సిన అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇప్పటికైనా జీవీఎంసీ యంత్రాంగం స్పందించి రోడ్డు నిర్మాణం నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఎం.మన్మధరావు, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - విశాఖ : ఈ నెల 12, 13 తేదీల్లో ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి ఎం మన్మధరావు ముఠా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. పూర్ణా మార్కెట్ లో ఏఐటీయూసీ జిల్లా మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 12వ తేదీన ఉదయం 10 గంటలకి సరస్వతి పార్కు నుండి జరిగే కార్మిక మహా ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు హాజరుకానున్నారని తెలియజేశారు. మహాసభల్లో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలపై చర్చించి, భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టాన్ని రూపొందించి, వారికి అన్ని హక్కులూ కల్పించాలని ఏఐటీయూసీ అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు. రానున్న కాలంలో పోరాటాల ద్వారానే వీటిని సాధించుకోవాలని అన్నారు.

ప్రసాద్ స్కీమ్ పనులపై ఎమ్మెల్యే ముత్తంశెట్టి ఆరా

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించు కున్నారు. ఇంచార్జ్ ఈఓ వి. త్రినాధరావు, ఏ.ఈ.ఓ సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు సునిల్ పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకుని బేడా ప్రదక్షిణ చేశారు. స్వామి వారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చేయించారు. వేద పండితుల వేద ఆశీర్వచనం పలికారు. ఇంచార్జ్ ఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పిదప అవంతి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ కోసం దేవస్థానం ఈఈ శ్రీనివాసరాజు వర్యాటక శాఖ అభివృద్ధి పనుల ప్రదేశాల మేప్ ను చూపిస్తూ వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారులు, వైదిక పెద్దలు అందరి సహాయ సహకారాలతో తితిదే తరువాత అప్పన్న దేవస్థానంకు దేశ, విదేశాల్లో మరింత పేరు ప్రఖ్యాతలతో పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులో తీసుకుని రావటం కోసం ప్రసాద్ స్కీమ్ పనులపై దృష్టి సారిస్తున్నామన్నారు.పిదప ఇఓ కొండపై ఉన్న అన్నపూర్ణ సత్రం లో పాలక మండలి సభ్యులు తో కూడా సమావేశం అయ్యి ఇటీవికాలంలో కొన్ని పత్రికల్లో వస్తున్న కారణాలపై దృష్టి సారించింది దేవస్థానం పరువు కాపాడాలని, నిజా నిజాలు తెలుసుకుని తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి

విశాలాంధ్ర - మల్కాపురం : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధనకై నిరంతరం చిత్తశుద్ధితో కృషి చేయాలని మల్కాపురం పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ శ్రీ జి.డి.బాబు అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థినుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ- చదువు వల్లే వ్యక్తిత్వం వికసిస్తుందని, ధైర్యం వస్తుందని అన్నారు. మహిళా సాధికారతలో విద్య మొదటిమెట్టని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ-సెయింట్ ఆన్స్‌లో చదివిన ప్రతి విద్యార్థిని ఈ సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. విద్యార్థినులంతా తమకు ప్రకాశించే రత్నాలు వంటి వారిని, వారికి పదును పెట్టడమే తమ ధ్యేయమని అన్నారు. డిగ్రీ పూర్తి చేసుకుంటున్నా విద్యార్థినులు తమ విద్యాసంస్థను మర్చిపోకూడదని అన్నారు. విద్యార్థి ఎదిగినప్పుడు తల్లిదండ్రులతో సమానంగా ఆనందపడేది గురువులేనని అన్నారు. సమావేశంలో యాజమాన్య ప్రతినిధులు,అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు. వివిధ అంశాలలో ప్రతిభ చూపిన వారికి పోలీసు ఇన్స్ పెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఎన్. సి.సి.,ఎన్.ఎస్.ఎస్., క్రీడలు మరియు ఇతర సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసా పత్రాలతో సత్కరించారు. తృతీయ సంవత్సర విద్యార్థినులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

నులిపురుగుల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

ఎంపీపీ శారదా ప్రియాంక

విశాలాంధ్ర - భీమిలి : నులుపురుగులు నిర్మూల నకు అందరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ మధ్య శారదా ప్రియాంక పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో 1-19 సంవత్సరాల పిల్లలందరకి నులి పురుగుల మందులు వేయించాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, వాలంటీర్ లు భాగస్వామ్యం కావాలన్నారు. ఆనందపురం ఎంఈఓ గంగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ తమ పిల్లలకు భోజనం చేసిన ఒక గంట తర్వాత ఆల్బెండజోల్ మాత్రం వేయించాలని రిజిస్టర్ లో వారి పేరు ప్రక్కన ఒక టిక్ మార్క్ పెట్టాలి అని అన్నారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ ఎం. గంగు నాయుడు మాట్లాడుతూ 1-2 వయసు పిల్లలకు సగం మాత్ర రెండు చెంచాల మధ్య పొడి చేయాలి మాత్రను సులభంగా మింగ గలిగేలా సురక్షితమైన నీరు కలిపి ఇవ్వాలని, 3-19 సంవత్సరాల పిల్లలకు, ఒక పూర్తి మాత్రం ఇవ్వాలని గొంతులో మాత్రం ఇరుక్కోకుండా బాగా నమాలాలి సురక్షితమైన త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే మా పరిధిలో 15 సచివాలయాల్లో 16520 పిల్లలను గుర్తించామని వారికి పదో తేదీన ఆల్బెండజోల్ మాత్ర వేయిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడపా లవరాజు, యూత్ ప్రెసిడెంట్ జగన్, డాక్టర్ షహనాజ్ సాదియా సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పంచ గ్రామాల, కంపర పాలెం నిర్వాసితుల భూహక్కుపై రీ సర్వే చేయండి : ఆడారి

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ విశాఖ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పై జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆడారి పాల్గొన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా ఇన్చార్జ్ మంత్రి వర్యులు విడదల రజనీ ఆధ్వర్యంలో రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పనులక సమీక్ష సమావేశం నిర్వహించారు. కొండవల ప్రాంతాల నందు డైన్లు రిటైనింగ్ వాల్స్, వారికి భూహక్కుపై రీ సర్వే వార్డుల వారీగా కార్పొరేటర్లు తెలిపిన సమస్యలపై 15 రోజులలో పరిష్కారం కావాలని ఆడారి కోరారు విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలపై విపులంగా సమీక్షించి, వాటిపై చేపట్టవలసిన చర్యలు గురించి అధికారులకు సంబంధిత శాఖాధిపతులకు ఆదేశాలు ఇచ్చారు. సమీక్షించిన సమస్యలు. నియోజకవర్గ పరిధిలో గల రైల్వే సమస్యలపై సమగ్ర దర్యాప్తు, సంబంధిత శాఖాధికారులతో ఉమ్మడి సమావేశం నిర్వహించాలని కోరారు. రెవెన్యూ సమస్యలపై సాధ్య సాధ్యం పరిశీలించి వారికి కేటాయింపులు చేయడం. కుమారి కళ్యాణ మండపం ఎన్ ఎస్ టి ఎల్ గేటు వరకు డబల్ రోడ్డు వేయాలని. పంచ గ్రామాల సమస్యలు, కంపర పాలెం నిర్వాసితుల కాలనీ వారికి భూహక్కుపై రీ సర్వే వార్డుల వారీగా కార్పొరేటర్లు తెలిపిన సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలన్నిటిపై 15 రోజులలో పరిష్కారం చేయుటకు ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు క్లస్టర్ కన్వీనర్లు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

3 విడత వారాహి విజయ యాత్రలో వివాదాస్పద భూములలో పవన్ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ఉమ్మడి విశాఖ జిల్లాలో త్వరలో జరగబోయే మూడో విడత వారాహి విజయ యాత్రలో జనసేనని పవన్ కళ్యాణ్ వివాదాస్పద భూములను పరిశీలిస్తానని ప్రకటించిన నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం భయంతో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ను అమల్లోకి తెచ్చిందని జనసేన నాయకులు ఆరోపించారు. శనివారం జరిగిన విలేకరుల సమా వేశంలో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి, పార్లమెంట్ కమిటీ సభ్యులు శ్రీ రాందాస్ గోవింద్, మాజీ కౌన్సిలర్ తాడి రామకృష్ణ, మళ్ల శ్రీను, అప్పికొండ గణేష్, విరమహిళా సీత, కోన దుర్గ, గొల్లవిల్లి రాజు,కాంద్రేగుల ప్రసాద్, లక్ష్మణ్, దుర్గ ప్రసాద్,గణేష్, వర్మ, శ్యామ్‌లు మాట్లాడుతూ జిల్లాలో నీ కసింకోట మండలం, బయ్యవరం రెవిన్యూ విస్సన్నపేట సర్వే నెంబర్ 195/2 లో జరుగుతున్న భూ కుంభకోణం పై అనేక మార్లు జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గం కేంద్రంగా క్షేత్ర స్థాయి పోరాటాలు చేసిన , జిల్లా కలెక్టర్ దగ్గర నుండి అధికారులు అందరికి వినతి పత్రాలు అందించిన మరలా తిరిగి విచారణకు ఆదేశించడం తప్ప విచారణ నివేదికలు మాత్రం బహిర్గతం కావడం లేదని ఆరోపించారు. వైసీపీ నేతలు, గుడివాడ అమర్నాథ్ అతని బినామీలు చేస్తున్న అక్రమాలు బహిర్గతం చేసి తీరుతామని హెచ్చరించారు. ఇటీవల విస్సన్నపేట భూ ములను అనుకుని ఉన్న ఉగ్గిన పాలెం సర్వే నెంబర్ 458/2 లో కూడా కొండ పోరంబోకు భూములను సైతం ఆక్రమణ చేస్తున్నారు అని రంగబోలు గెడ్డకు వీళ్ళు కాలువలను కూడా కప్పే స్తున్నారు అని ఈవిధంగా పర్యావరణ విధ్వాంసంకు పాల్ప డుతున్న వీరిని వదిలేది లేదు అని హెచ్చరించారు.

ANDHRA UNIVERSITY
SCHOOL OF DISTANCE EDUCATION
(Programs Entitled by the Distance Education Bureau, UGC, New Delhi)

ADMISSION NOTIFICATION FOR THE ACADEMIC YEAR 2023-2024

Online Applications are invited from the candidates for Admission into the following Online U.G & P.G Programs in School of Distance Education, Andhra University, Visakhapatnam, A.P. for the Academic Year 2023-24

Online P.G.Programs :
1. MBA
2. MCA
3. M.Com.
4. M.A. (HRM)
5. M.Sc.(Psychology)
6. M.A. Economics
7. M.A. (J&MC)
8. M.A. English
9. M.A. Political Science
10. M.A. Sociology

Online U.G.Programs :
1. B.A. (History,Economics,Politics)
2. B.Com.
3. B.Com. (Accountancy)

Note : Apprenticeship Embedded Degree Programs are offered for B.A., B.Com, M.Com, M.A. (Economics) & M.A. (Political Science) Programs

For admissions details, eligibility, fee, duration etc.,
Visit: www.andhrauniversity.edu.in.
Ph:0891-2754966, 2844162/2844164

Applications Online submission link opens from 05-08-23
Last date for Online submission of Applications 31-08-23

Visakhapatnam, Dt: 03-08-2023 DIRECTOR

'క్విట్ మోడీ-సేవ్ వైజాగ్ స్టీల్' నినాదంతో దీక్ష

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 9వ తారీకు "క్విట్ మోడీ-సేవ్ వైజాగ్ స్టీల్"అన్న నినాదంతో జరుగుతున్న నిరసన దీక్షను జయప్రదం చేయండి అని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్య రామ్ పిలుపునిచ్చారు. నేడు ఉక్కు నగరంలోని స్టీల్ సిఐటియు కార్యాలయంలో స్టీల్ సిఐటియు వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను, ప్రభుత్వ రంగ పరిశ్రమల భవిష్యత్తును నిర్వీర్యం చేస్తోందని దీనికి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు "క్విట్ మోడీ- సేవ్ ఇండియా" అన్న నినాదాన్ని ఇచ్చాయని, అందులో భాగంగానే విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీగా ఈ నినాదంతో పెద్ద ఎత్తున కార్మిక లోకాన్ని కదిలించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన వివరించారు. ఇదే సందర్భంలో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని తీవ్రంగా ముడి సరుకులు కొరతను సృష్టించి తద్వారా ఈ పరిశ్రమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ పనికివత్తాసుగా గంగవరం పోర్ట్ యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. ఈ సమయంలో కార్మికుల మధ్య ఐక్యతను పెంపొందించే విధంగా ప్రతి సిఐటియు కార్యకర్త కృషి చేయాలని తద్వారా ఐక్య ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా విశాఖ స్టీల్ కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయడంలో యాజ మాన్యం, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మిక ప్రయోజనాలను ఆశించి కార్మిక సంఘాలు తమ విద్వేషాలను పక్కనపెట్టి ప్రభుత్వ యాజమాన్యాలపై పోరాటానికి సన్నద్ధం చేయాలని ఆయన వివరించారు. కోల్ ఇండియా కార్మికులకు వేతన కాల పరిమితి ఐదు సంవత్సరాలు ఉండడంతో వారికి 46% ఎంజిబిని పొందారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయాన్ని సెయిల్ కార్మికులు పరిగణలోకి తీసుకొని ఐదు సంవత్సరాల వేతన కాల పరిమితి ముగిసిందని తద్వారా జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడానికి రెండు ఇంక్రిమెంట్లను ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్ తో పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే సెయిల్ లోని 36 సిఐటియు అనుబంధ సంఘాలు వైజాగ్ స్టీల్ కార్మికులకు వేతనాలు అమలు చేయాలనే డిమాండ్‌తో ప్రతిఘటన మొదలైందని ఆయన అన్నారు. తద్వారా కార్మికులకు నూతన వేతనాలు అమలుకు మనందరం మరింత కృషి చేయవలసిన బాధ్యత ప్రతి సిఐటియు కార్యకర్త పైన ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు బి.అప్పారావు, యు.వెంకటేశ్వర్లు, పుల్లారావు, మొహిద్దిన్, ఏ.శ్రీనివాసరావు, రమణ మూర్తి, ఆర్ రాజేశ్వరరావు, డిఎస్ శ్రీనివాస్, రామన్న, విడివి పూర్ణ చంద్ర రావు, డి.సత్యనారాయణ, కె.బాలశౌరి, సిహెచ్ వెంకట్రావు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసి ఉద్యమ నేత సున్నం రాజయ్యకు జోహార్లు : పి.బాలదేవ్

విశాలాంధ్ర - అరకులోయ : ఆదివాసి ఉద్యమకారుడు మార్గదర్శకుడు ప్రజల పక్షపాతి మచ్చలేని మహనీయుడు ఆదివాసి ముద్దుబిడ్డ కామ్రేడ్ సున్నం రాజయ్య 3వ వర్ధంతి అరకువేలోయలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి రామన్న అధ్యక్షతన జరిగింది. సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం అయినది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసి హక్కులు చట్టాలు అమలుకై 1/70 చట్టం రక్షణకై అసెంబ్లీలో ట్రైబల్ అడ్వైజర్ కమిటీ (టి ఏ సి)చట్టసభల్లో పోరాటం చేశారని ప్రస్తుతం 1/70 చట్టం ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల్లో అమలులో ఉందంటే ఆనాటి సున్నం రాజయ్య గారి నాయకత్వంలో ఆదివాసి ప్రజల పోరాటమని మూడుసార్లు ఎమ్మెల్యేగా ఆదివాసి ప్రజల సేవకే ఆ పదవిని అంకితం చేశారని నీతి నిజాయితీ నిస్వార్థంగా పనిచేశారని పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై అటవీ హక్కుల చట్టం అమలుకై ఆదివాసి ప్రజల అభివృద్ధికై విద్య వైద్యం సకాలంలో అందాలని నిండు అసెంబ్లీలో కోయ భాషలో ప్రసంగించి ఆదివాసుల గొప్పతనాన్ని చాటి చెప్పారని కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కనీస వేతనం అమలుకై పోరాటం చేశారని సున్నం రాజయ్య గారి చూపిన మార్గం అనుచర ణీయమని ఆదివాసులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడి చేస్తున్న ఈ నేపథ్యంలో అటవీ సవరణ చట్టం రద్దుకై, బోయ వాల్మీకులకు ఎస్టి జాబితాలో చేర్చొద్దని, జీవో నెంబర్-3 చట్టబద్ధం చేయాలని, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై పోరాటం చేయడమే సున్నం రాజయ్య గారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్య క్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న నాని బాబు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్పీ పోతురాజు జిల్లా కార్యదర్శి కేమోసియా కార్మిక సంఘం నాయకులు నాయకులు రాజు రాంబాబు కొండలరావు దాసమ్మ మంజుల కళావతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరాలు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : మండలంలో వివేకానంద ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, సీనియర్ రిపోర్టర్ స్వర్గీయ బండి. రామకృష్ణ గారి జ్ఞాప కార్థం మండలంలోని బీసీ కాలనీ, చింతరేగు పల్లి, రేఖపల్లి గ్రామాల వద్ద ఉచిత వైద్య శిబిరాలు రేపు ఆదివారం నిర్వహించబడుననీ క్లబ్ అధ్యక్షుడు ఎం సత్తిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. బీసీ కాలనీలో ఉదయం 8 గంటలకు, చింతరేగుపల్లిలో మధ్యాహ్నం 1 గంటకు, రేఖపల్లిలో సాయంత్రం 4 గంటలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడునని ఆయన తెలిపారు. డాక్టర్ సుందర్ ప్రసాద్, డాక్టర్ గురుతేజ , డాక్టర్ శివకృష్ణ ఈ వైద్య శిబిరాలలో వైద్యం నిర్వహిస్తారని ఉచితంగా మందులు అందజేయబడినని. ఈ వైద్య శిబిరాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గర్భిణీలకు పౌష్టికాహారం అందజేత

విశాలాంధ్ర - గాజువాక సిటీ : గాజువాక పాతకర్ణవానిపాలెం అంగనవాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న బిజెపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు , 72 వార్డ్ కార్పొరేటర్ ఏజె స్టాలిన్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కిట్లను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గర్భిణీ స్త్రీలకు అందజేస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మని స్తారని తద్వారా ఆరోగ్య భారతదేశం అవత రిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లే వేసుకోవడం దారుణమని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పోటో కూడా కిట్లపై లేదని అన్నారు . కార్యక్రమంలో అంగనవాడి నిర్వహకురాలు పూర్ణ కుమారి జనసేన నాయకులు కర్ణం. కనకారావు ,పెద్దలు సిరసపల్లి అప్పారావు ,గొంతిన. దేవుడు, సచివాలయ అడ్మిన్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రారంభమైన పంద్రాగస్టు ఆటల పోటీలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని పెదరామభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఆటల పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, తదితర పోటీలు నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం కోడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు గణసాల వెంకటేశ్వర రావు, ఐ.శివాజీరావు, ఎల్‌జి నాయుడు, వై.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యా యులు షేక్ రహమాన్, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదు

ఏపిటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ

విశాలాంధ్ర - చింతపల్లి : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఏపిటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీ సత్యనారాయణ అన్నారు. ఉపాధ్యా యుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 55 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించబడ్డాయని,. వారిలో అనేక మంది సర్దుబాటు చేయబడ్డారనీ, అనేక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులు రద్దు కాబడ్డాయని, అదే క్రమంలో ఎంఈఓ -2 పోస్టులు మంజూరు చేశారనీ,. ఇన్ని చేసిన ప్రభుత్వం వేతనాలు అందక ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో మాత్రం శ్రద్ధ కనపరచడం లేదంటూ నిరసన ప్రదర్శన చేసి బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు తక్షణమే సకాలంలో వేతనాలు చెల్లించాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏపీటీఎఫ్ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దేపూరు శశి కుమార్, గౌరవాధ్యక్షుడు లోచల. చిట్టి నాయుడు, మండల అధ్యక్షుడు అప్పన్న దొర, వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు టేక్ హెూమ్ రేషన్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని నామవరం అంగనవాడీ కేంద్రంలో ఎంపీపీ ఇసరపు పార్వతి చేతుల మీదుగా గర్భిణీలకు టేక్ హెూమ్ రేషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురందాసు రామలక్ష్మి, సూపర్‌వైజర్ ఎండి నిషా, అంగనవాడీ కార్యకర్తలు నాగఫణి, శ్యామల, నాగిని తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణం లోని రాజీవ్‌నగర్ కాలనీలో జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ చేతుల మీదుగా గర్భిణీలకు టేక్ హెూం రేషన్ కిట్లు పంపిణీ చేశారు. గర్భిణీలకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పల్లా ప్రసాద్, ఎఎన్ఎం వి.నాగమణి, గంగారత్నం, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జి.సౌజన్య ఉన్నారు.

వెల్‌ఫైర్‌ను ఆవిష్కరించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) న వెల్‌ఫైర్‌ను విడుదల చేసింది. ఇది విలాసవంతమైన స్వీయ చార్జింగ్ బలమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ మాస్టర్‌పీస్, ఇది భారతీయ ఆటోమోటివ్ ల్యాండ్‌స్కేప్‌లో సౌకర్యం, అధునాతనత పనితీరు యొక్క సారాంశాన్ని పునర్నిర్వచించనుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. పూర్తి సరికొత్త వెల్‌ఫైర్ అద్భుతమైన సౌలభ్యం మెరుగైన మొబిలిటీ, కమాండింగ్ ఫోర్స్ మరియు డైనమిక్ పరాక్రమాన్ని అందిస్తుంది, ఇది డ్రైవింగ్ అనుభవాన్ని అసాధారణ ఎత్తులకు తీసుకు వెళ్తుందన్నారు. సహజమైన సాంకేతికత ఆలోచనాత్మకమైన సౌకర్యాలతో రూపొందించబడిన ఈ వాహనం ప్రతి ప్రయాణంలో సౌలభ్యం మరియు విలాసాన్ని అందిస్తుందన్నారు. పూర్తి సరికొత్త వెల్‌ఫైర్ శక్తివంతమైన పనితీరును అందించినప్పటికీ, ఇది తక్కువ ఇంధన వినియోగం కార్బన్ పాదముద్రలను కూడా నిర్ధారిస్తుంది. వెల్‌ఫైర్ ఒక బలమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనం అని చెప్పారు.

వృద్ధురాలి కుటుంబాన్ని పరామర్శించిన జనసైనికులు

విశాలాంధ్ర - పెందుర్తి : గత నెల 30న, జీవిఎంసీ 95వ వార్డు సుజాతనగర్ లో వాలంటీర్ చేతిలో హతమైన వృద్ధురాలు వరలక్ష్మీ కుటుంబాన్ని జనసేన పార్టీ వార్డు అధ్యక్షుడు కంచిపాటి మధు, పార్టీ నాయకులు బలగ వైకుంఠ రావు, మెండా సతీష్, పిన్నింటి పార్వతి తదితరులుపరామర్శించారు. శనివారం ఉదయం వారింటికి వెళ్లిన జనసైనికులు ఆ కుటుంబానికి అన్ని విదాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

యూపీఎస్సీ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- యూపీఎస్సీ జాయింట్ సెక్రటరీ ముకేశ్‌లాల్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : నగరంలో ఆదివారం నిర్వహించబోయే యూపీఎస్సీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యూపీఎస్సీ జాయింట్ సెక్రటరీ ముఖేష్ లాల్ తెలిపారు. శనివారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్ష నిర్వ హణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం గం 10.00 నుంచి 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 గంటలు వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలో మొత్తం 5 కేంద్రాలలో 1869 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి, అండర్ సెక్రటరీ ఆర్కే దీక్షిత్, లోకల్ ఇన్స్ ఫెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలు : ఎస్పి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జిల్లాలో అనకాపల్లి, పరవాడ , నర్సీ పట్నం సబ్ డివిజన్ల లలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని ఎస్పీ కే.వీ .మురళీకృష్ణ తెలిపారు. సెక్షన్ అమలులో ఉండగా బహిరంగ సభలు, ఊరేగింపులు, పబ్లిక్ రోడ్ల నందు లేదా వీధుల్లో ఇతర మార్గాల్లో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన సెక్షన్ 30 పోలీసు యాక్ట్ ప్రకారం శిక్షార్హం. ఎవరైనా ముందస్తుగా సబ్ డివిజన్ అధికారుల అనుమతితో మాత్రమే కార్యక్రమాలు నిర్వహించాలనీ ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - రావికమతం : మండలంలో కవగుంట, గుడ్డిప, గ్రామాల అంగన వాడి కేంద్రాలలో శని వారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను ఆయా గ్రామాల సర్పంచులు దాసరి సూర్యకుమారి వరహాలు, గుమ్మాల గణేష్, చినపాచిల అంగన్వాడీ కేంద్రంలో రావికమతం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని బాలింతలు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ రెండు రోజుల క్రితమే ప్రారంభించడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరోగ్య వంతంగా ఉన్నప్పుడే వారికి పుట్టే బిడ్డలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. తల్లి, బిడ్డ , గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇటువంటి సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, అర లీటరు వంటనూనె.. రెండు కేజీల మల్టీ గ్రీన్ అరకేజీ బెల్లం ...1/2 కేజీ సెనగ అచ్చులు...1/2 కేజీ ఎండు ఖర్జూరం...25 గుడ్లు...మూడు కేజీలు బియ్యం...కేజీ పప్పు5 లీటర్ల పాలు కేజీ రాగి పిండి మొదలగు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నడిపించాలని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం కరోనా ప్రభావంతో రెండు ఏళ్ల పాటు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ దానిని పూర్తిగా ఎదుర్కొని కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి వీరికి పోషక ఆహారాన్ని అందించడం ఎంతో ఆనందదాయకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, వెంకటలక్ష్మి, శ్రీను రాజేశ్వరి, చల్లయ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి పాలనలో పోలీసులు తీరు దుర్మార్గం : బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ వన్ తీసుకువచ్చి రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలను రోడ్ షో బహిరంగ సభలను నిలువరించడానికి పెట్టిన జీవోను హైకోర్టు కొట్టి వేసినప్పటికీ పుంగనూరు సంఘటనపై మరలా పోలీసులు 30 యాక్ట్ తీసుకొచ్చి రాజకీయ పార్టీలు ధర్నాలు ఊరేగింపులు సభలు నిర్వహించకుండా ప్రతి నియోజకవర్గంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం దుర్మార్గమని జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అగ్రహారం వ్యక్తం చేశారు. స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ. నిన్న పుంగనూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పర్యటనలో భాగంగా తంబళ్లపల్లి పుంగనూరు మీదుగా వెళుతున్న సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి సోదరుడు తంబళ్లపల్లి శాసనసభ్యులు చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవాలని ముందు ప్రణాళికా ప్రకారం ఆరు మండలాల నుండి వైసిపి కార్యకర్తలను గుండాలను రప్పించుకొని నల్లజెండాలతో నిరసన తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై రాళ్లు దాడి చేసి పోలీసులతో లాటి చార్జీ చేయించి చంద్రబాబు నాయుడు వుంగునూరు వస్తున్న సందర్భంగా రాళ్లతో దాడి చేయించిన దృశ్యాలను సెక్యూరిటీ కమాండోలు అడ్డంగా బ్యాగులు పెట్టడం వల్ల చంద్రబాబు రాళ్ల దాడి నుండి కమెండోలు రక్షించారని వీడియో విజువల్స్ ద్వారా స్పష్టంగా కనబడుతున్న మంత్రి రామచంద్రారెడ్డి చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి రాయలసీమ డిఐజి అమ్మిరెడ్డి తెలుగుదేశం శ్రేణులు వల్లే ఇటువంటి సంఘటన జరిగిందని చెప్పడం వైసిపి ప్రభుత్వానికి ఊడిగం చేసినట్లుగా ఉందని అన్నారు. పులివెందుల లాంటి నియోజవర్గంలో ప్రశాంతంగా చంద్రబాబు పర్యటన సాగిందని అటువంటిది పుంగనూరు తంబళ్లపల్లిలో కావాలనే చంద్రబాబు పర్యటన అడ్డుకోవాలని తగిన విధంగా పోలీసులతో ముందుగానే మాట్లాడుకుని వైసీపీ శ్రేణులు వచ్చినప్పటికీ వారిని నివారించకుండా తిరిగి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకులపై అక్రమ కేసులు బనాయించడ దుర్మార్గమైన చర్యని నాగ జగదీష్ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగు తుండటం వలన ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కాలని ఉద్దేశంతో పోలీస్ యాక్ట్ 30న తీసుకొచ్చి మరలా కోర్టులు ముందు దోషిగా నిలబడదానికి మరొకసారి జగన్ రెడ్డి సిద్దపడుతున్నారని జైలు కూడుకి అలవాటు పడ్డ జగన్ రెడ్డి పోలీసులతో ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి చేసే ప్రయత్నంలా కనబడుతుందని నాగ జగదీష్ ఘాటుగా విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్ దాడి జగన్ ఆళ్ల రామచంద్రరావు సాలాపు నాయుడు అండిబోయిన శేషు వేగి వెంకటరావు కర్రి మల్లేశ్వరరావు బొడ్డేడ శ్రీను ఆళ్ల జగన్ ఆకుల నానాజీ పెంటకోట శివరాం వానపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

లింగంపేట శ్రీ నూకాలమ్మ ఆలయ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - గొలుగొండ : మండలంలో లింగంపేట శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆలయ భూముల్లో ఐదువేల మొక్కలు నాటే కార్యక్రమం ఎంపీపీ గజ్జలకు మణికుమారి జడ్పీటిసి సుర్ల వెంకటగిరి బాబు సర్పంచ్ తోకల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు 15 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆలయ భూముల్లో వేప కొబ్బరి రాగి జాఫర్ మొదలగు పది రకాల మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోషల్ ఫారెస్ట్ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొందలను ఒక రత్నం వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ వైస్ ఎంపీపీ సార్ల బాబ్జి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు సర్పంచ్ పత్తి రమణ శ్వాసల్ ఫారెస్ట్ ఆఫీసర్ భాగ్య గ్రామ వైయస్సార్ నాయకులు జి.త్రిమూర్తులు నాని కవి మంగరాజు గణేషు శివ మల్లేశ్వరరావు రాజుభాయ్ పలువురు ఈ మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు

పలు మండలాల్లో పారిశుద్ధ్య పనులు : డిఎల్‌పిఓ కొండలరావు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు డివిజన్లోని నాలుగు మండలాలలో వరద గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి టి. కొండలరావు పేర్కొన్నారు. శనివారం జిల్లా పంచాయతీ అధికారి. టీ.కొండలరావు మాట్లాడుతూ చింతూరు. కూనవరం. విఆర్‌పురం. ఎటపాక మండలంలోని వరద ముంపునకు గురైన గ్రామాలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారి ఆదేశాల మేరకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే వారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమం నిర్వహించుటకు సుమారు 250 మంది పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మలేరియా. డెంగు. వ్యాధులు రాకుండా దోమల నివారణ కొరకు దోమలు నివారణకు సంబంధించిన పొగ. ప్రతి గ్రామంలోని బ్లీచింగ్. ముగ్గు ఎక్కడికక్కడ పారిశుధ్య కార్మికులతో చేయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ వరదకు సంబంధించిన గ్రామాలలో డ్రైనేజీలు మట్టితో పూడిపోవడం జరిగిందని డ్రైనేజీలు పూడిక తీత కూడా పారిశుద్ధ్య కార్మికులతో చేయించడం జరిగిందని అదేవిధంగా చెత్త చెదారం ఎక్కడికక్కడ ప్రతి గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని ఆయన అన్నారు. నాలుగు మండలాలలో డివిజనల్ పంచాయతీ అధికారి జి.యన్ యల్ వి.రాఘవన్. ఇఓపిఆర్‌డిలు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది ఎక్కడికి అక్కడ పర్యవేక్షించి పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించడం జరిగిందనీ తెలిపారు.

వానొచ్చిందంటే... పంట పొలాలను తలపిస్తున్న రహదారులు

తెదేపా, వైకాపా ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు ఏమయ్యాయి...?

గుత్తేదారుడు నిర్లక్ష్యానికి సాక్ష్యంగా అంతర్ల రహదారి

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి నుంచి పెద్ద పైపు మీదుగా అంతర్ల వెళ్లే ప్రధాన రహదారి వానొచ్చిందంటే.. పంట పొలాలను తలపిస్తుంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, నేడు వైకాపా ప్రభుత్వ హయాంలో రెండు దఫాలు ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనా, పనులు చేజిక్కించుకున్న గుత్తేదారుడు నిర్లక్ష్యం కారణంగా ఈ రహదారి నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయి వర్షాలు పడినప్పుడల్లా రహదారి బురద మయమై పంట పొలాన్ని తలపిస్తుంది. బురదమయం కావడంతో ఈ రహదారి గుండా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఈ రహదారికి ఆనుకొని ఉన్న పెద్ద పైపు వీధి ప్రజలతోపాటు, అంతర్ల గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి నిర్మాణం చేపడితే చింతపల్లికి చేరుకునేందుకు సులభతరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారుల సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చేయడం శుభపరిమానమే అయినప్పటికీ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ రహదారి నిర్మాణం పనులు చేపట్టేందుకు గుత్తేదారునితో పాటు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధుల స్పందించి బురద మయమైన రహదారిని నిర్మాణం చేపట్టి ప్రజలు రాకపోకలు సాగించేందుకు వినియోగంలోకి తీసుకురావాలని ఈ రహదారిని ఆనుకుని ఉన్న పెద్ద పైపు, అంతర్ల గ్రామస్తులు కోరుతున్నారు.

మణిపూర్ ఘటనకు వ్యతిరేకంగా క్రైస్తవ సంఘాల నిరసన

విశాలాంధ్ర - విశాఖ సిటీ : మణిపూర్‌లో ఇటీవల జరిగిన దాడులు చాలా దారుణమని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు నినదించారు. శనివారం జీవీఎంసీ గాంధీ పార్కులో గల ధర్నా చౌక్ లో క్రైస్తవుల మీద మణిపూర్లో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా సిస్టర్ లుధియానా పాల్, ఉమెన్ ఇన్ క్రైస్ట్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని క్రైస్తవ మహిళలు సంఘటితంగా ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిస్టర్ లుదియా పాల్ మాట్లాడుతూ మణిపూర్లో క్రైస్తవ మహిళలపై జరిగిన దాడి భారతదేశంలోని ప్రతి మహిళపై జరిగిన దాడిగా మనం గుర్తించి నిరసన తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ ఇప్పటికే మణిపూర్ లో మూడునెలలుగా జరుగుతున్న ఈ మారణ హెూమంలో 175 మంది ప్రాణాలు కోల్పోయారని 60 వేల మంది నిరాశ్రయులయ్యారని ఎన్నో గ్రామాలు ప్రజలు తమ ఊర్లు విడిచి వెళ్లిపోవడం జరిగిందని, ఇలాంటి పరిస్థితి మునిపెన్నడు ఏ రాష్ట్రంలోనూ లేదని ఈ యొక్క మరణ హెూమాన్ని ఆపే దిశగా కేంద్ర ప్రభుత్వం, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మణిపూర్లో క్రైస్తవుల చర్చిలపై, క్రైస్తవుల హాస్పిటల్ క్రైస్తవుల స్కూల్స్, క్రైస్తవుల ఆస్తులపై జరుగుతున్న ఉద్దేశకర పూరిత దాడులను అరికట్టాలని కోరారు. ఇలాంటి చర్యలు భారతదేశంలో జరగడం వల్ల ప్రపంచ దేశాలలో భారతదేశం చులకన అవుతుందని భారతదేశం ముస్లిం వ్యతిరేకి అని క్రైస్తవ వ్యతిరేక అని ప్రపంచ దేశాలలో ముద్రపడితే భారతదేశం యొక్క అభివృద్ధి కుంటుపడుతుందని, అందువల్ల భారతీయులను ఇతర దేశాల వారు చులకనగా చూసే అవకాశం ఉందని తెలియజేశారు ఈ మారణ హెూమం వెనుక సామాజిక ఆర్థిక రాజకీయ కోణాలు ఉన్నాయని భారతదేశ ప్రజాస్వామ్యానికి ఇది హాని కలిగించే అంశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ హెప్సిబ, సాల్మన్ ప్రసన్న, సుధీనా పాల్, రూతు, షైనీ, ప్రిస్కిల్లా, గోల్డ్ మియర్, అన్ని, వన్నీ, జెన్నీ, అభిషేక్, రాజేంద్రప్రసాద్ అధిక సంఖ్యలో క్రైస్తవ మహిళలు పాల్గొన్నారు.

చింతూరు ఎస్‌టి, బిసి కాలనీ వరద ముంపు బాధితులు మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా



విశాలాంధ్ర - చింతూరు : చింతూరు ఎస్‌టి కాలనీ బిసి కాలనీ నిమ్మలగుడెం గ్రామానికి కూడా వరద నష్టం ఇవ్వాలని స్థానిక ప్రజలు మండల రెవిన్యూ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ రెవిన్యూ అధికారులు అధికార పార్టీ నాయకులు కలిసి కుట్రపూరితంగా పై మూడు గ్రామాలకు అన్యాయం చేశారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు సుమారు ఈ కార్యక్రమంలో 200 మంది పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంని మండల బిజెపి సంఘభావం ప్రకటించారు. మాజీ ఎంపిటిసి సొడే కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య మండల అధ్యక్షుడ డివిఎస్ఎన్. రమణ రెడ్డి మాట్లాడుతూ తప్పుడు నివేదికల ద్వారా గ్రామానికి అన్యాయం చేయవద్దని అధికార పార్టీ కుట్రలో అధికారులు బలి కావోద్దని అన్నారు.ముంపుకు దూరంగా ఉన్న జెడ్పీటీసీ మురళి ఇక్కడ డబ్బులు తీసుకువెళ్ళి పంచి ఇక్కడ స్థానికులకు చేస్తున్నారని అన్నారు. ముంపు లేని గ్రామాలకు ఇవ్వడం లో బిజెపి వ్యతిరేకించడం లేదు కానీ అంత కంటే ముందు ముంపునకు అనుకుని భయంతో బ్రతుకుతున్న ఎస్‌టిబిసి కాలనీ ప్రజలును పట్టించుకోక పోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం స్పందించ కుండా ఉంటే హైకోర్టుకు వెళ్లి న్యాయం కోరతామని పోరాటం మరింత ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సత్యపాటి రమణ రామయ్య అలి కరీం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే విడుదల చేయాలి



విశాలాంధ్ర - హుకుంపేట : హుకుంపేటలో తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కే.లక్ష్మణరావుకు వినతిపత్రం అందజేశారు. శనివారం ఏపీటీఎఫ్ సంఘ నాయకులు ఉపాధ్యాయుల జీతాలు తక్షణమే విడుదల చేయాలి.హుకుంపేట, నుండి బదీలీపై వెళ్లిన ఉపాధ్యాయు లకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వ లేదని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సం ఘ నాయకులు మత్స్యరాజు, ప్రభా కర్రావు పేర్కొన్నారు. రాష్ట్రశాఖ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీలపై, పదోన్నత లపై రివెరిఫికేషన్ ద్వారా సర్దుబా టు జరిగిన ఉపాధ్యాయులకు నేటి వరకు జీతాలు నేటి ప్రభుత్వం చెల్లిం చలేదని తెలిపారు. గత నెలలో 55 వేల మంది ఉపాధ్యాయులు బదిలీ లపై వెళ్లారు, వారిలో రీ వెరిఫికేషన్ ద్వారా సర్దుబాటు చేయబడ్డారు. వందలాది పాఠశాలలకు ప్రదానోపా ధ్యాయలు లేకపోవటంతో ఆపాఠశా ల్లో పని చేసే ఉపాధ్యాయులకు, నూతనంగా ఎంఈవో-2 పోస్టులు నియమకాలు జరిగాయి వారికి నేటి వరకు జీతాలు చెల్లించలేదని పేర్కొ న్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయు లు సమస్యలు పరిష్కరించి జీతాలు వెంటనే మంజూరు చేయలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు దొర, మత్స్యరాజు,ఎం సత్యారావు, కన్నరావు, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులను పరామర్శించేందుకు టీడీపీ బృందం పర్యటన

- వరద బాధితులని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలి
- మాజీ హోంశాఖ మాత్యులు నిమ్మకాయల చినరాజప్ప

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు కూనవరం, విఆర్ పురం, ఎటపాక మండలాల్లోని వరద బాధితులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని మాజీ హోంశాఖ మాత్యులు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు .శనివారం తొలుత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు .అనంతరం చింతూరు శబరి ఒడ్డు సంతపాక లోని వరద బాధితులను నేరుగా కలుసుకొని వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోలవరం బ్యాక్ వాటర్‌తో మా ప్రాంతంలోని ఇల్లు పొలాలు పూర్తిగా ముంపు కి గురవు తున్నాయని ఈ బాధలు ప్రతి సంవత్సరం పడలేక పోతున్నామని మాకు తక్షణమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు ఇళ్లకు డబ్బులు ఇచ్చి మమ్మల్ని మైదాన ప్రాంతాలకు తరలించి మాకు పక్కా ఇల్లు కట్టించాలని తెలిపారు. ప్రభుత్వం కొన్ని ప్రాంతాలకే వరద నష్టం కింద 2,వేలు రూపాయలు నిత్యవసరకులు ఇచ్చి కొన్ని ప్రాంతాలకు ఇవ్వకుండా ఉండటం సబబు కాదన్నారు .ముంపుకు గురైన ప్రాంతాలు గుర్తించి అదేవిధంగా వాటిపై గ్రామాలను కూడా గుర్తించి వారికి కూడా ప్రభుత్వం నిత్యవసర సరుకులు నగదు ఇవ్వాలని అన్నారు .ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో గోడౌన్లలో బఫర్ స్టాక్ నిల్వ ఉంచాలని అదేమీ లేకుండా వరదొచ్చినప్పుడే మాత్రమే హడావుడి చేస్తున్నారు. పునరావస కేంద్రాలలో ప్రజలకు సరైన భోజన వసతి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అనపర్తి మాజీ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రంపచోడవరం నియోజకవర్గ అబ్జర్వర్ ఎర్ర వేణుగోపాల్ రాయుడు రంపచోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ వంతల రాజేశ్వరి మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు బాబు రమేష్ మండల నాయకులు ఇళ్ళ చిన్నారెడ్డి, ఓ బిల్లనేని రామారావు, చౌదరి మల్లెలి వెంకటేశ్వరావు, ఎండి జహంగీర్, మోతుగూడెం ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, ముత్యాల శ్రీరామ్, సాల్మన్ రాజ్, మంగవేణి, రియాజ్ ,శీలం తమ్మయ్య, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా-ఛత్తీసఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలు

తరలివచ్చిన వేలాది మంది గిరిజనులు

విశాలాంధ్ర - చింతపల్లి : ఆంధ్రా-ఛత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టులు దండకారణ్యంలో అమరవీరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మావోయిస్టులు అమరవీరుల వారోత్సవాలను భగ్నం చేయడానికి పెద్ద ఎత్తున పోలీసులు ఒక పక్క రంగంలోకి దిగి గాలింపు చర్యలు నిర్వహిస్తుండగా, మరొ పక్క సరిహద్దుల్లో పెద్ద ఎత్తున వర్షాలు పడుతున్నప్పటికీ మావోయిస్టులు ఇవేమి లెక్కచేయకుండా వారోత్సవాలును ఘనంగా నిర్వహించడం విశేషం. ఆంధ్రా-ఛత్తీసఘడ్ సరిహద్దుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద బహిరంగంగానే వారోత్సవాలను నిర్వహించారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు కటకం సుదర్శనరెడ్డి, కామ్రేడ్ ఆనంద్‌తో బాటు మావోయిస్టు పార్టీలో ఉంటూ అమరులైన మావోయిస్టులు పేరిట భారీ స్తూపం నిర్మించి వారికి నివాళర్పించారు. ఈ కార్యక్రమానికి సరిహద్దు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మృతులకు నివాళర్పించారు. ఈ మేరకు వీడియో ప్రకటనను మావోయిస్టు పార్టీ దండకారణ్య కమిటీ విడుదల చేసింది. సరిహద్దుప్రజలు సహకారంతో మావోయిస్టు పార్టీ ఈ వారోత్సవాలను నిర్వహించినట్లు దండకారణ్య కమిటీ ఈ ప్రకటనలో పేర్కొంది.

శ్రీ చైతన్య పాఠశాలలో ఎలక్షన్ నమూనా

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలు పగడ్బందీగా జరిగాయి. ప్రిన్సిపల్ పి తారకేశ్వర రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థుల చేత తమ నాయకులను ఎన్నుకునేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరిపించారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్ డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్స్, స్పోర్ట్స్ కెప్టెన్, సిసిఏ కెప్టెన్లను విద్యార్థులు ఎన్నుకొన్నారు. ఈ విధానం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడ తాయని ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం ఏర్పడుతుందని ప్రధానోద పాధ్యాయులు తెలిపారు గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఉత్తరాంధ్ర పాఠశాలల ఏ.జీ. ఎంఎం వి.సురేష్, రీజనల్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ, అకడమిక్ డీన్ ఎస్వీ గోవిందరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎం ఆర్ వి శేషగిరి టెక్నికల్ సపోర్టర్ జె.శ్రీహరి ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

ఎస్ వన్ ఎయిర్ కోసం ఓలా కొనుగోలు విండో ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : దేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ఎంతగానో ఎదురుచూస్తున్న దాని ఎస్ ఒన్ ఎయిర్ ఎలక్ట్రిక్ స్కూటర్ కొరకు కొనుగోలు విండో ప్రారంభించినట్లుగా ప్రకటించింది. ఈ స్కూటర్ ఇప్పుడు అందరు వినియోగదారులకు ఆగస్ట్ 15 వరకు రూ. 1,09,999 పరిచయ ధర వద్ద కొనుగోలుకి అందుబాటులో ఉంది. ఇప్పటికివచ్చి ఓలా ఎస్ 1 ఎయిర్‌కి ప్రతిస్పందన, దేశమంతటా కలిపి వినియోగదారుల నుండి అందుకున్న 50,000కు పైగా బుక్కింగ్స్‌తో అసాధారణంగా ఉంది. వినియోగదారులు విశాఖపట్నంలోని నాలుగు ఓలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్స్ దొండపర్తి, గోపాలపట్నం, గాజువాక, మరియు శారదా కాలనీలలో ఉన్న వాటినిలో దేనినైనా సరికొత్త ఎస్1 ఎయిర్ ఎలక్ట్రిక్ స్కూటర్ వివరాలు సమగ్రంగా తెలుసుకోడానికి సందర్శించవచ్చు. ఇంకా, వారు ఈ సెంటర్స్ వద్ద సులభమైన ఫైనాన్సింగ్ ఎంపికల గురించి సమాచారం పొందవచ్చు మరియు వారి కొనుగోలు ప్రయాణాన్ని ఓలా యాప్ నుండి పూర్తి చేసుకోవచ్చునని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

ఉపాధ్యాయ సమస్యలపై ధర్నా

విశాలాంధ్ర - పద్మనాభం : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలని శనివారం ఎంఈఓ కార్యాలయం ఎదుట మండల ఏపీటీఎఫ్ ఉపాధ్యా యుల సంఘం నమ్మి పద్మరాజు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ ధర్నాలు ఉపాధ్యాయులు, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని. క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ చేయాలని ఈ ధర్నాలో పేర్కొన్నారు. సభ్యులు సూర్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో రోడ్డును పరిశీలించిన ఇరిగేషన్ డిఈ జగదీశ్వర్‌రావు

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలోని తిమ్మాపురం రెవిన్యూ పరిధిలో కోనవానిపాలెం వద్ద సర్వే నెంబర్ 41 చెరువు గర్భం నుండి రోడ్డు వేయడానికి ప్రయత్నం చేసిన ప్రదేశాన్ని పాయకరావుపేట ఇరిగేషన్ డిఈ జగదీశ్వర్ రావు పరిశీలించారు. కొందరు అక్రమంగా చెరువు గర్భం నుంచి రోడ్డు వేస్తున్నారని ఇరిగేషన్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శనివారం డిఈ ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎస్ రాయవరం మండలం ఇరిగేషన్ ఏఈ చిన్నారావుకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటూ నిఘా పెట్టడం జరుగుతుందని డిఈ వెల్లడించారు.

7న సీపీఐ మండల సమితి సమావేశం



విశాలాంధ్ర - జీకేవీధి : ఈ నెల 7న జీకేవీధి నాగదేవత గుడి వద్ద సిపిఐ మండల సమితి సమావేశం నిర్వహించనున్నామని సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు జరిగేఈ సమావేశంకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ హాజరవుతారన్నారు. కావున జిల్లా కార్యవర్గం, సమితి సభ్యులు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

అనంతపద్మనాభ స్వామి ఘాట్ రోడ్డు పూర్తి చేయాలని టిడిపి సెల్ఫీ

విశాలాంధ్ర - పద్మనాభం : అనంత పద్మనాభ స్వామి ఘాట్రోడ్ ను పూర్తిచేయాలని భీమిలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు సెల్ఫీ చాలెంజ్ చేశారు. పద్మ నాభం గ్రామంలో వేంచేసిన శ్రీ అనంత పద్మనాభస్వామి కొండపైకి ఘాట్ రోడ్డు నిర్మాణం నాలుగు సంవత్సరాలుగా నిధులు లేక పూర్తి కాలేదని. ఆయన అన్నారు, ఈ నియోజకవర్గ మంత్రిగా చేసిన మొత్తం సెట్ శ్రీనివాసరావు మూడు సంవత్సరాలుగా రోడ్ల అభివృద్ధిలో ఎటువంటి లక్ష్యాలు సాధించలేకపోయారని ఆయన విమర్శించారు. అనంతపద్మనాభం దర్శించుకోవడానికి దీనివల్ల భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారని. దేవాలయం అభివృద్ధి కూడా నోచుకోలేదని ఆయన అన్నారు, ఇప్పటికైనా రోడ్లు పూర్తి చేయాలని ఆయన చాలెంజ్ సెల్ఫీలో స్థానిక ఎమ్మెల్యే కి ఛాలెంజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జడ్పిటిసి కే దామోదర్ రావు. టిడిపి నాయకులు జి ప్రసాదు కే శ్రీను. గంగరాజు. రమణ పాల్గొన్నారు.

జగనన్న ఇంటికి అడ్డంకు..గిరిజన మహిళకు పట్టా మంజూరు

- అడ్డుకునకుంటున్న ప్రజా ప్రతి నిధి - న్యాయం చేయాలనీ గిరిజన మహిళా ఆందోళన

విశాలాంధ్ర - ఎటపాక : సొంతయింటి కల సాకారం అందించేందుకు జగనన్న శ్రీకారం చుట్టిన నవరత్నాలలో భాగంగా పేదలందరికి ఇల్లు అనే లక్ష్యంగా చేపట్టిన జగనన్న ఇంటికి రక్షణ లేకుండా పోయిందని ఓ మహిళ ఎటపాక మీడియా సమావేశం లో పేర్కొనది . ఎటపాక మండలం నెల్లిపాక పంచాయితీ లోని గోగుబాకా గ్రామానికి చెందిన గిరిజన మహిళ రుక్మిణి ఆమె గత 30సం త్సరాలు గా ఇదే గ్రామంలో నివసిస్తున్నని, ఆమె స్థలంలో ప్రభుత్వం జగనన్న ఇల్లు పథకం ద్వారా ఇల్లు మంజూరాయిందని, ఇంటి నిర్మాణ పనులు చే పడుతూండగా స్థానిక ప్రజా ప్రతి నిధులు, ప్రజలు అడ్డుకుంటారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. అక్కడ నుండి భద్రాచలం వచ్చి రామాలయం, బస్టాండ్ వద్ద ఆశ్ర యించు కుంటున్నాని తెలిపింది. ఇట్టి విషయాన్ని మండల తాసిల్దార్ కి విన్న వించగా మీ ఇంటికి ఎటువంటి ఆటంకాలు రావని చెప్పారు. దింతో ఇంటి నిర్మాణం చేపడుతుండగా కొందరు వ్యక్తులు వచ్చి నా ఇంటి నిర్మాణాన్ని అడ్డుకొని, ధ్వసం చేసారని . ఈ విషయాన్ని పోలీస్ శాఖ వారికి విన్న వించమన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గురిజన మహిళా నైనా నాకు ఇంటిని నిర్మించుకునేందుకు అడ్డుగా లేకుండా చేసి నా ఇంటి నిర్మాణానికి న్యాయం చేయగలరని మీడియా ముందు విన్న వించుకుంది.

భీమిలి బిఎల్‌ఓలతో జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జాయింట్ కలెక్టర్ కే.విశ్వనాథన్ అధ్యక్షతన భీమిలి ఆర్డిఓ, ఆనందపురం, భీమిలి, పద్మనాభం, విశాఖ రూరల్, తాహశీల్దారులు, బిఎల్వోలతో సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా జేసీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో చాలా తక్కువ మంది తక్కువ శాతం లో ఉన్నారని ఆగస్టు 21 లోపు శత శాతం ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి చేయనిపక్షంలో బి యల్ ఓ ల పై చర్యలు తీసుకుంటామని, ఇందులో భాగంగా కొంతమంది ఎలక్షన్ బిఎల్వోలు 13 శాతం, 15% 18% వని మాత్రమే చేశారని, తెలిపారు కొందరు బిఎల్‌ఓలు, సర్వర్ మొరాయించడం సచివాలయంలో సిబ్బంది కొరత వలన, అలాగే పనులు నిమిత్తం త్తం బయటికి చాలామంది వెళ్లిపోతున్నారని వారికి ఉన్న సమస్యలను తెలిపారు ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి, మూడు మండలాలు, రూరల్ ఎమ్మార్వోలు, లోకవరపు రామారావు, కోరాడ వేణుగోపాల్, శ్రీవల్లి తదితరులు ఎమ్మార్వోలు, ఎలక్షన్స్ సిబ్బంది, బిఎల్వోలు పాల్గొన్నారు.

నిర్వాసితుల కోసం ఛలో ఢిల్లీ

విశాలాంధ్ర - కూనవరం : పోలవరం ప్రాజెక్ట్ వరదల వల్ల ముంపు మండలాలు ఏటా తడిసి ముద్దవుతున్నాయి. ప్రభుత్వాలకు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని మండల సీపీఎం పార్టీ జిల్లా నాయకులు మేకల నాగేశ్వరావు అన్నారు. అందుకే ఢిల్లీలోనే ఈ సమస్య పై పోరాడాలని ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని తలపెట్టామని అన్నారు.38 మంది సీపీఎం కార్యకర్తలు ఢిల్లీ వెళ్లేందుకు బయలుదేరారు. ఈమేరకు శనివారం కూనవరంలోని ఆ పార్టీ కార్యాలయం నుంచి జండా ఊపి ప్రారంభించారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముంపు మండలాల ప్రజల సమస్యలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య,మండల కార్యదర్శి పాయం. సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి : చిట్టిబాబు

విశాలాంధ్ర - హుకుంపేట : తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చే విధంగా వరి సాగు చేయవచ్చాని డాట్సెంటర్ శాస్త్రవేత చిట్టిబాబు పేర్కొన్నారు. మండలంలో డి చింతలవీధి గ్రామంలో డ్రుమ్మసీడర్ వినియోగం దాని మూలంగా కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగా హన కల్పించి పొలంలో విత్తనాలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి సాగులో చాలా ఖర్చు చేసి అధిక శ్రమపడి విత్తనాలు నాటుతున్నారని అయితే డ్రాము సీడర్ ద్వారా తక్కువ విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చాని తెలిపారు. వరి నాట్లు వరస క్రమం లో నాటుతుందని, విత్తనాలు తక్కు వగానే తీసుకుంటుందని, కూలీల బాధ తగ్గుతుందని తెలిపారు. రైతు లు డ్రమ్ము సీడర్ను వినియోగించి ఖర్చులకు, శ్రమకు దూరం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో డాట్ సెంటర్ శాస్త్రవేతలు, జగనాథం, స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ లీలావతి, అగ్రికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ ఎస్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - ఎటపాక : ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ పరిధిలోని గోళ్ళ గట్ట లో ఎంపీపీ ఎస్ స్కూలును గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ గుండి సీతాలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, పిల్లలను భోజన విషయం భోజనం బాగానే పెడుతున్నారని, శనివారం ఉదయం రాగుల జావా ఇచ్చారని, మధ్యాహ్న భోజనం పప్పు ఆక్కూరతో భోజనం పెట్టినట్లు తెలిపారు, అనంతరం పిల్లలను ఉద్దేశించి, ప్రతిరోజు స్కూలుకు క్రమం తప్పకుండా రావాలని, శ్రద్ధగా పాఠాలు విని మరియు చదివి, చదివిన స్కూలుకు ఉన్న ఊరుకు, మంచి పేరును తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్లో విషయంలో దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందని, ఇంత అత్యాధునిక స్మార్ట్ బోర్డ్ ఉంచుకొని వైఫై లేదని చెప్పడం కరెక్ట్ కాదని చెప్పి విషయం ను ఎంఈఓ గారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట శశికుమార్, సచివాలయ కన్వీనర్లు, ఎర్ర గోల నరసింహారావు, కాకాని సురేష్, ముత్తి బోయిన రాము, మరియు సెక్రటరీ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

కలిగొట్ల గ్రామంలో దొంగతనం చేసిన నిందుతుడు అరెస్టు



విశాలాంధ్ర - దేవరాపల్లి : మండలంలో కలిగొట్ల గ్రామంలో శుక్రవారం దొగ్గ పోతయ్య ఇంట్లో రెండున్నర తులాల బంగారం, నాలుగు వేల రూపాయలు నగదును దొంగిలించబడిందని స్థానిక పోలీసు స్టేషన్ యస్సై డి.నాగేంద్ర తెలిపారు. కలిగొట్ల గ్రామానికి చెందిన దొగ్గ పోతయ్య కుటుంబం ఇంటికి తాలాలు వేసి పొలం పనులకు వెళ్లిపోయారు.అదే గ్రామానికి చెందిన వనుం పాలవెల్లి (29)సం ట్రాక్టర్ డ్రైవర్ పోతయ్య ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న రెండున్నర తులాల బంగారం, నాలుగు వేల రూపాయలు నగదు దొంగలించి పోయాడు సాయింత్రం ఇంటికి వచ్చిన పోతయ్య తమ ఇంట్లో దొంగతనం విషయం తెలుసుకొని దేవరపల్లి పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా యస్సై కేసు నమోదు చేసారు.పోతయ్య ఇచ్చిన వివరాలు ద్వారా అనుమానితుడుగాఉన్న వనుం పాలవెల్లి కాశీపురం జంక్షన్ వద్ద ఉండటంతో అదుపులోకి తీసుకుని సోదా చెయ్యగా ఆభరణంతో పాటు నగదు ఉన్నాయని తెలిపారు. వేంటనే నిందుతుడుని అరెస్టు చేసి చోడవరం కోర్టుకు తరలించడం జరిగిందని యస్సై నాగేంద్ర తెలిపారు.

రైతులను పట్టించుకోకే పెరిగిన కూరగాయల ధరలు

విశాలాంధ్ర - జీకేవీధి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను సరిగా పట్టించుకోకపోవడం వలనే కూరగాయల ధరలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి చుక్కలు చూపిస్తున్నాయని మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులను ప్రభుత్వాలు ప్రోత్సహించకపోవడంతో కూరగాయల సాగు విస్తీర్ణం తగ్గుతున్నందున కూరగాయల ధరలు సైతం పెరుగుతున్నాయన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు తోడు నిత్యావసర వస్తువుల ధరలు, ఇప్పుడు కూరగాయల ధరలు సామాన్య పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావల్సి వస్తోందన్నారు. 2014లో అప్పటి యుపిఎ ప్రభుత్వానికి ఉల్లిపాయల ధరలు చుక్కలు చూపించాయని, ఇప్పుడు 2024లో ఎన్‌డిఎ ప్రభుత్వానికి టమోటా ధరలు చుక్కలు చూపిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వ్యవసాయం, కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకొని ఇటు రైతుల కష్టాలు, అటు ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి మండల టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు పాల్గొన్నారు.

10న విద్యార్థులకు నులిపురుగులు మందుల అందజేత

విశాలాంధ్ర - వి.మాడుగుల : ఈ నెల 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని మాడుగుల ఎంపిపి పెదబాబు పేర్కొన్నారు. శనివారం దీనికి సంబంధించి పిహెచ్‌సి వైద్యులు ప్రసాద్‌పాత్రుడు, సిబ్బంది, శంకర్, తదితరులు శనివారం నులిపురుగుల నివారణ మందులను చూపించి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మహిళను గాయపరిచిన మరో మహిళ అరెస్టు

విశాలాంధ్ర - మాకవరపాలెం : మహిళను గాయపరిచిన మరో మహిళను అరెస్టు చేశామని మాకవరపాలెం ఎస్సై రామకృష్ణ తెలిపారు. కుటుంబ తగాదాల నేపథ్యంలో బయ్యవరం గ్రామానికి చెందిన లాలం చిన్నతల్లి (58)ని ఇదే గ్రామానికి చెందిన లాలం లక్ష్మీ (45) గడ్డపారతో తలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఈ నేపథ్యంలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై అవగాహన

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం ఎంపిడిఓ అరుణశ్రీ ఆధ్వర్యంలో ఈ నెల 10న జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవంపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలో 5470 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, 10వ తేదీన జరిగే కార్యక్రమంలో నులిపురుగులు మాత్రలు అందేలా చూడాలన్నారు. మిగిలిన వారికి 17వ తేదీన అందజేయడం జరుగుతుందని డాక్టర్ శ్రీవిద్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య, బూరుగుపాలెం వైద్యాధికారిడాక్టర్ చరణ్, విద్యాశాఖ నుంచి ఎన్‌వి.రమణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజిని, సిహెచ్‌ఓ రమేష్, ఎంపిహెచ్‌ఓ జాన్సన్, సచివాలయ ఏఎన్‌ఎం, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీలేరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి సన్నాహాలు

విశాలాంధ్ర - సీలేరు : ఆగస్టు 9న జరుగు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జీకేవీధి మండలం సీలేరులో ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసీ జెఏసి నాయకులు శనివారం దారకొండ పంచాయితీ హనుమాన్ జంక్షన్‌లో సోభ జగన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించుకొని తీర్మానించుకున్నారు. గత ఆరు సంవత్సరాలుగా దారకొండ పంచాయతీ కేంద్రంలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఈసారి గుమ్మిరేవుల పంచాయితీ నేలజర్త గ్రామంలో 8వ తేదీన దారకొండ పంచాయతీ హనుమాన్ జంక్షన్, దుప్పులవాడ పంచాయితీ కేంద్రంలో ఈ నెల 9వ తేదీన జరుపుకొని అనంతరం సీలేరులో మొత్తం నాలుగు పంచాయతీల ప్రజలతో భారీ జనసమీకరణతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోబోతున్నట్టు జెఏసి నాయకులు తెలిపారు. నాలుగు పంచాయితీలలో గల ఆదివాసీ ఉద్యోగులు, వ్యాపారులు,రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జెఏసి నాయకులు సుంకరి విష్ణుమూర్తి, పోతురాజు, గోవింద్, భైశెట్టి సుందరరావు, కొర్రా మార్క్ రాజు, కోడా ఆనంద్, గొర్లె గణేశ్వరరాజు, అల్లంగి రాజు, పోతురాజు, మల్లుదొర, కొర్రా రాంబాబు, బాకూరి కోటేశ్వరరావు, సోభ జగన్, పొత్తూరి రాంబాబు, మోహన్, భౌదు, సతీష్, కిల్లో సొన్ను తదితరులు పాల్గొన్నారు.

జీజామృతంపై అవగాహన

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం జంగాలపల్లి గ్రామంలో శనివారం కొప్పిశెట్టి సూరిబాబు అనే రైతు యొక్క పొలంలో జీజామృతంతో వరినారు శుద్ధి చేయడంపై ప్రకఅతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించారు. జీజామృతంతో వరినారు శుద్ధి చేయడం వలన తెగులు, పురుగు రాదన్నారు. వరినారు కొసలు త్రుంచి నాట్లు వేయడం వలన కాండం తొలిచే పురుగు ఆశించదని చెప్పారు. వరుస క్రమంలో వరి నాట్లు (లైన్ షోయింగ్) వేయడం వలన, కాలిబాటలు తీయడం వలన దోమ పోటు రాదని, పెద్ద పెద్ద గాలులు వీచినప్పుడు వరి చేను పడిపోకుండా ఉంటుందని, ఎరువులు, కషాయాలు స్ప్రే చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. గాలి వెలుతురు బాగా తగులుతుందని, ఇలా చేయడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుదర్శన్, వేనమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : అనుమతులు లేకుండా గెడ్డను ధ్వంసం చేసి, తవ్వకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పీఎల్‌పురం గ్రామానికి చెందిన పడాల తమ్మారావు (బాబ్జి) తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్వే నెంబర్ 108లో 108/1, 108/2గా సబ్ డివిజన్ చేసినట్లు తెలిపారు. ఒకటి రోడ్డు, రెండవది గెడ్డగా అడంగల్‌లో చూపించినట్లు తెలిపారు. అయితే ఎటువంటి అనుమతులు లేకుండా గెడ్డను ధ్వంసం చేసి, తవ్వకాలు చేస్తున్నారని తెలిపారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు. విఆర్వో, ఆర్‌ఐలకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తవ్వకాల కారణంగా దొరనగర్ కాలనీ ముంపుకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. గెడ్డను పరిశీలించి, తవ్వకాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పడాల తమ్మారావు (బాబ్జి) కోరారు.

చిన్నారి వేదశ్రీకి ఆశీర్వదించిన ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మిర్తిపాటి అశోక్, జగదీశ్వరి దంపతుల కుమార్తె అయిన మిర్తిపాటి వేదశ్రీకి చిన్నారి పుట్టిన రోజు సందర్భంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఈ చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బాగా చదువుకొని ఎంతో ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలని ముత్యాలనాయుడు చిన్నారి వేదశ్రీని ఆశీర్వదించారు.

రైతు వద్దకే ప్రకృతి వ్యవసాయ వనరులు

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని కేశవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంను ఏర్పాటు చేసి, మండల ప్రత్యేక అధికారి లచ్చన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా లచ్చన్న మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు వచ్చే తెగుళ్లు, పురుగులకు ప్రకృతిలో లభించే ఆకులు, ఆవుపేడ, ఆవు మూత్రం తదితర వాటితో తయారైన కషాయాలు, ద్రావణాలు కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు. పంట పొలాల్లోనే కాకుండా పెరట్లో పండించే ఆకుకూరలు, కూరగాయలకు కషాయాలు, ద్రావణాలు ఉపయోగించవచ్చని తెలిపారు. తక్కువ ఖర్చుతో నివారణ చేసుకొని ఆరోగ్యవంతమైన ఆహారం తినవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పల్లెల మణికంఠ స్వామి, సర్పంచ్ మేడిశెట్టి రామగోవిందు, పల్లెల జోగారావు, ఎం.రామలక్ష్మి, ఉత్తమ రైతులు అప్పన్న, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తామరం అంగన్వాడీ2 కేంద్రంలో శనివారం వైయస్సార్ సంపూర్ణ పోషణ, టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు హరిబాబు, వైస్ ఎంపిపి లక్ష్మీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజ, అంగన్వాడీ టీచర్ శ్యామల పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు రెండు నెలలు బకాయి జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - చోడవరం : ప్రభుత్వ బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు బకాయి పడిన రెండు నెలల జీతాలు తక్షణమే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘం ఏ.పి.టి.ఎఫ్. డిమాండ్ చేస్తోంది. ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు దశల వారీ ఉద్యమంలో భాగంగా శనివారం చోడవరం తహశీల్దారు కార్యాలయం వద్ద వారు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.టి.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమరాన త్రినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా శాఖ లోని ఉపాధ్యాయ బదిలీల్లో అసంబద్ధ నిర్ణయాలు తీసుకుని రేషనలైజేషన్ పేరిట హైస్కూల్ హెచ్.ఎం. పోస్టులను రద్దు చేసిందని, ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతాలకు బిల్లు ఎవరు చేయాలనే సందిగ్ధతకు పూర్తి క్లారిటీ ఇవ్వలేదన్నారు. అలాగే కొత్తగా అప్ గ్రేడ్ అయిన హైస్కూల్ హెచ్.ఎం.లకు నేటికీ డి.డి.ఓ. నెంబర్లు క్రియేట్ చేయలేదని తెలిపారు. మండల విద్యా శాఖాధికారి - 2 అనే కొత్త పోస్ట్ సృష్టించి వారి స్థాయిని తగ్గించి, వారికి పని భారం పెంచిందని, వారి జీతాలు ఎవరు చేయాలనే క్లారిటీ లేదన్నారు. బదిలీపై వచ్చిన, వెళ్ళిన ఉపాధ్యాయులు వారి కుటుంబాలకు ఇబ్బంది కలుగజేస్తూ కక్ష పూరితంగా ఉన్న అధికార ప్రభుత్వంపై పోరాటానికి, న్యాయ పరమైన సమస్యల సాధనకు సంఘం రాష్ట్ర శాఖ దశలవారీగా ఉద్యమానికి పిలుపు నిచ్చింది అని తెలియజేశారు. అనంతరం తహశీల్దార్‌కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.టి.ఎఫ్. జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మహాలక్ష్మి నాయుడు, మండల అధ్యక్షుడు ఆర్.చిరంజీవి, జనరల్ కార్యదర్శి బి.వి. కె.కిషోర్, ఉపాధ్యాయ కో ఆపరేటివ్ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్లు కె. వాసు, ఎల్.శ్రీను, డి.వి.వి.రమణి, కె.అప్పన్న, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.